చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ 'ఫ్రీడం ఆఫ్ వాయిస్'

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ ఏర్పాటు చేసిన ఫ్రీడం ఆఫ్ వాయిస్ కార్యక్రమం రాజకీయ పార్టీలకు అతీతంగా స్వేచ్ఛగా గళం నినదించింది. గురువారం హెూటల్ మయూరలో జరిగిన ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గణపతినీడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రతీకగా నిలిచిన భారతదేశంలో గతంలో ఎన్నడూ లేని విధంగా మన రాష్ట్రంలో అరాచకం నెలకొని ఉందని, చంద్రబాబు అక్రమ అరెస్ట్ దానికి ఉదాహరణగా చెప్పుకోవచ్చని అన్నారు. జరిగిన సంఘటనపై రాజకీయాలకు అతీతంగా అందరూ ఖండిరచవలసిన సమయం ఇదేనని పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీకామేశ్వరరావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజలపై దాడులు విపరీతంగాపెరిగాయిఅన్నారు.సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అరెస్టు చేయడం సిపిఐ పార్టీ తీవ్రంగాఖండిస్తుందన్నారు. టిడిపి జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున, టిడిపి సీనియర్ నాయకులు ద్వారపురెడ్డి జగదీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజులు మాట్లాడుతూ ఎటువంటి ఆధారాలు లేకుండా రాష్ట్ర ప్రధాన ప్రతిపక్షనేత అరెస్ట్ అప్రజాస్వామికమని అన్నారు. లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ, మాజీ మంత్రి పడాల అరుణ, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు దయానంద్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాజ్యాంగేతర శక్తి పరిపాలనలో ప్రజలు నలిగిపోతున్నారని, ప్రజలలో చైతన్యం రావాలని పేర్కొన్నారు. టిడిపి విజయనగరం పార్లమెంటరీ న్యాయవిభాగం అధ్యక్షుడు ఉపాధ్యాయుల రవిశంకర్ మాట్లాడుతూ 20 ఏళ్ల న్యాయవాద వృత్తిలో ఇటువంటి పరిపాలనా విధానాన్ని గతంలో ఎప్పుడూ చూడలేదని అన్నారు.

రిలే నిరాహార దీక్షలో టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - వేపాడ : తెలుగు దేశం పార్టీ అధినేత మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా నియోజకవర్గ కేంద్రం ఎస్ కోటలో మాజీ ఎమ్మెల్యే సారథ్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో వేపాడ మండలానికి చెందిన ఎస్టీ నాయకులు గురువారం దీక్షలో పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షురాలు, మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి, వీలుపర్తి శివారు చిన దుంగాడ నాయకులు కొప్పల అప్పారావు, ఉగ్గిన ఈశ్వరరావు, కడకొండకు చెందిన చీపూరు దేముదు, పలువురు మహిళా నాయకు రాళ్లు, వివిధ మండలాలకు చెందిన ఎస్టీ నాయకులు పాల్గొన్నారని మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి చెప్పారు.

పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ ప్రక్రియ పూర్తి : కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర - విజయనగరం : జిల్లాలో పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ ప్రక్రియ తుదిదశకు చేరింది. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో మొత్తం 1847 పోలింగ్ స్టేషన్లు ఉండనున్నాయి. ఓటర్ల సంఖ్య తక్కువగా ఉండటం వల్ల రాజాం నియోజకవర్గంలోని కేవలం ఒక్క పోలింగ్ స్టేషన్ రద్దు కానుంది. 49 పోలింగ్ స్టేషన్ల స్థానాలు మారనున్నాయి. మరో 99 పోలింగ్ స్టేషన్లలో స్వల్ప మార్పులు చోటుచేసుకొని పేర్లు మారనున్నాయి. ఈ వివరాలను గురువారం నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి వెల్లడించారు. వీటికి సంబంధించి రాజకీయ పార్టీలకు ఏమైనా అభ్యంతరాలుంటే, సాయంత్రానికల్లా తమకు తెలియజేయాలని, శుక్రవారం నాటికి జాబితా ఖరారు కానుందని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో, ఆయా నియోజక వర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులు మాట్లాడుతూ, రేషనలైజేషన్ ప్రక్రియకు సంబంధించిన వివరాలను తెలిపారు. నియోజకవర్గాల్లోని పోలింగ్ స్టేషన్ల మార్పులు, చేర్పులను వివరించారు. ఇప్పటికే అన్ని నియోజకవర్గాల్లో రాజకీయ పార్టీల అభిప్రాయాన్ని తెలుసుకోవడం జరిగిందని, తుది జాబితా ఖరారు చేసేముందు చివరిసారిగా ఇంకా ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కలెక్టర్ కోరారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ అభిప్రాయాలను చెప్పారు. ఒకటి రెండు విషయాల్లో ఇంకా కొద్ది సమయం కావాలని కోరగా, ఇప్పటికే తుది గడవు సమీపించిందని, సాయంత్రంలోగా ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్, డిఆర్ఓ ఎస్‌డి అనిత, నియోజకవర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ఎంవి సూర్యకళ, ఎం.అప్పారావు, బి.సుదర్శనదొర, వెంకటేశ్వర్రావు, పద్మలత, మున్సివల్ కమిషర్ ఆర్.శ్రీరాములనాయుడు, ఎన్నికల విభాగం సూపరింటిండెంట్ దేవ్ ప్రసాద్, డిటిలు, విజయనగరం ఎంపిపి మామిడి అప్పలనాయుడు, వివిధ పార్టీల ప్రతినిధులు ఐవిపి రాజు, రొంగలి పోతన్న, శ్రీనివాసరెడ్డి, కె.తవిటిరాజు, బి.శివప్రసాదరెడ్డి, ఎస్.సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శివరామకృష్ణ ఆధ్వర్యంలో జల దీక్షలు

విశాలాంధ్ర - గజపతినగరం : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా గురువారం టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యకర్తలు నాయకులు ఎం గుమడం గ్రామం వద్దగల చంపావతి నదిలో జల దీక్ష చేపట్టారు చంద్రబాబు అరెస్టుకు గత తొమ్మిది రోజులు గ నిరసనలు చేపడుతున్నామన్నారు అందులో భాగంగా నదిలో చంద్రబాబు త్వరగా విడుదల కావాలని జల దీక్ష కార్యక్రమం చేపట్టామని అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కొరుపోలు రమేష్ కుమార్ మిత్తి రెడ్డి ఈశ్వరరావు లంక సత్యనారాయణ మజ్జి గోవింద అరుణ పిన్నింటి లక్ష్మీనాయుడు కరుమజ్జి కృష్ణ బోను గోవింద చప్ప చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అంధకారంలో జాతీయ రహదారి

విశాలాంధ్ర - భోగాపురం : జాతీయ రహదారిపై విద్యుత్ వెలుగులు లేక అంధకారంలో ప్రయా ణిస్తున్న వాహన చోదకులకు ఇబ్బందులు పడు తున్నారు. జాతీయ రహదారుల సంస్థ విద్యుత్ ఎరియర్ బిల్లులు చెల్లించకపోవడంతో గత వారం రోజులుగా రహదారి పైనున్న విద్యుత్ లైట్లు వెలగడం లేదు. దీంతో రహదారిపై ప్రయాణిస్తున్న ప్రయాణికులుకు తాము ఎక్కడ ప్రయాణి స్తున్నామో తెలియక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అలాగే వంతెన పైనుంచి ద్విచక్ర వాహనదారులు వెళ్లాలంటేనే భయపడుతున్నారు. పాత ఏరియర్స్ బకాయిలు చెల్లిస్తే గాని విద్యుత్ ఇచ్చేది లేదని విద్యుత్ శాఖ తేల్చి చెప్పింది. ఇప్పటికిప్పుడు కేటగిరి మార్చేసి బిల్లులు చెల్లించాలంటే ఎలా అని హైవే అధికారులు అంటున్నారు. దీనిపై విద్యుత్ శాఖ సీఎండీకి హైవే అధికారులు లేఖ రాసినట్లు చెబుతున్నారు. ఏదేమైనా శాఖల మధ్య సమన్వయ లోపంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అలాగే సంబంధిత అధికారులు ఈ సమస్యను త్వరగా పరిష్కరించి జాతీయ రహదారిపై విద్యుత్ పునరుద్ధించాలని కోరుతున్నారు.

నెల్లిమర్ల తహశీల్దార్‌గా ధర్మరాజు

విశాలాంధ్ర - నెల్లిమర్ల : నెల్లిమర్ల తహశీల్దార్‌గా డి.ధర్మరాజు గురువారం బాధ్యతలు చేప ట్టారు. ఇక్కడ తహశీల్దార్‌గా పనిచేసిన రమణ రాజు రెండు నెలలు కిందట స్వచ్ఛంద పదవీ విరమణ చేయడంతో డిప్యూటీ తహశీల్దార్ శైలజ తహశీల్దార్‌గా వ్యవ హరించారు. గాజువాక మండల ఎలక్షన్ డిటీగా పనిచేసిన పదోన్నతిపై నెల్లిమర్ల తహశీల్దార్‌గా వచ్చారు.

క్రీడా పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - గుర్ల : ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో మండల లెవెల్ క్రీడా పోటీలను గురువారం ఎంపీపీ పొట్నూరు ప్రమీల, వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యులు పొట్నూరు సన్యాసినాయుడు, జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు ప్రారంభించారు. మండలంలో ఉన్న 12 జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల విద్యార్థులకు వాలీబాల్, కోకో, కబడీ, త్రో బాల్ మొదలగు పోటీలను నిర్వహించారు. క్రీడల్లో గెలుపొందిన విజేతలకు ట్రోఫీలును అందజేశారు ఈ ట్రోఫీలను కీర్తిశేషులు మాజీ శాసనసభ్యులు శ్రీ పొట్నూరు సూర్యనారాయణ జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు ప్రధానం చేశారు. విద్యతోపాటు ఆటలు పోటీల్లో కూడా రాణించాలని విద్యార్థులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తోట తిరుపతిరావు, పశుసంవర్ధక చైర్మన్ బెల్లాన బంగారునాయుడు, ప్రసాద్, ఎంపీటీసీ జోగు నాయుడు, విద్యాశాఖ అధికారిలు భానుప్రకాష్, శ్రీనివాస్, పిఈటి లక్ష్మణ తదితరు పాల్గొన్నారు.

వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడుకు ఘన సన్మానం

విశాలాంధ్ర - గరివిడి : మండలంలో గెద్దవు వలస గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ కొనిసి కృష్ణం నాయుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గరివిడి పట్టణానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ , జడ్పీచైర్మెన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ ఆశీస్సులు తో గరివిడి మండల వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్‌గా నియమితలయ్యానని నాపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యత ఉంచినందుకు పార్టీ కోసం అహర్నిసులు కష్టపడతానని, మండలంలో పార్టీని మరింత పటిష్టం చేస్తానని అన్నారు. ఈ కార్య క్రమంలో గరివిడి గ్రామ సర్పంచ్ ప్రమీలకుమార్, ఉపసర్పంచ్ బమ్మిడి కార్తిక్, డీసీసీబీ డైరెక్టర్ శివుకు కాంతారావు, సీనియర్ నాయకులు నీలాతి సూర్యనారాయన, వార్డు మెంబర్లు వలిరెడ్డి వాసు, పుక్కళ్ల నాగేశ్వరరావు, మజ్జి సంతోష్, విజినిగిరి ఈసు, వాల్లే శ్రీనివాసరావు, బోడసింగి సత్య నారాయణ, కింతాడా కిరణ్, కృష్ణ, ములగాపు సతీష్, చిరంజీవిరాజు పాల్గొన్నారు.

పర్యావరణ రక్షణకు పచ్చని చెట్లు దోహదం

విశాలాంధ్ర - శృంగవరపుకోట : పర్యావరణ పరిరక్షణకు పచ్చని చెట్లు దోహద పడతాయని గ్రీన్ ఎర్త్ ఆర్గనైజేషన్ (జియో) సంస్థ వ్యవస్థాపకుడు బొబ్బిలి రామకృష్ణ అన్నారు. జియో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కాపుసోంపురం మండల ప్రాథమిక పాఠశాలలో గత ఏడాది నాటిన ముప్పై కోనా కార్పస్ మొక్కలు, మూడు కొబ్బరి మొక్కలను నూరు శాతం ఎదిగేలా శ్రద్ధ తీసుకు న్నందుకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించి యమ్.కొండలరావు మాస్టారుని జియో వ్యవస్థాపకుడు బి.రామకృష్ణ దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండలరావు మాస్టారు ఏ పాఠశాల లో పనిచేసినా ఆ పరిసరాల్లో అనేక చెట్లు పెంచి తమ పాఠశాలను ఆదర్శవంతంగా రూపొందిస్తారన్నారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యమ్.వి.ఎ.సూర్య నారాయణ, ఉపాధ్యా యుడు టి. చిన్నంనాయుడు, యోగా శిక్షకుడు యమ్. సూర్యకాంత్ విద్యార్థులు పాల్గొన్నారు.

జగన్ వల్ల అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బంది

విశాలాంధ్ర - చీపురుపల్లి : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా చీపురు పల్లిలో రిలే నిరాహారదీక్షలు కొనసాగాయి. గురు వారం నాటి దీక్షలో నియోజకవర్గ తెలుగు యువత టీడీపీ నాయకులు దుర్గాసి కోటేశ్వరరావు,మీసాల కాశీ, చల్ల శ్రీరామ్, మంత్రి గోవింద, గంగుపల్లి జగదీష్, ముడిల రవణ, కర్రోతు పైడి నాయుడు,మీసాల శ్రీధర్, పనస రవి, నెమ్మాది శివ, వరపల శంకర్, సాలాపు వెంకటేష్, వెంపడాపు రామ్మూర్తి నాయుడు, రౌతు కనక రాజు,పిన్నింటి వివేక్, చింత శివ, రామకృష్ణ, రామకృష్ణ, శ్రీను, పరిసిరామ్, ఈశ్వరరావు, గడే సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. దీక్షలను నియోజకవర్గ నాయకులు రౌతు కాము నాయుడు, వెన్నె సన్యాసి నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలూ ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓటమి భయం తోనే చంద్రబాబు అక్రమంగా అరెస్ట్ చేశారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కెంగువ ధనంజయ, పిన్నింటి సన్యాసి నాయుడు, నాగులపల్లి నారాయణ రావు,గవిడి నాగరాజు, అరతి సాహు, మీసాల నవీన్, గడే సన్యాసప్పాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

మీతోనే మేము ..చంద్రబాబుకు పోస్టుకార్డులు రాసిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర - మెరకముడిదాం : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు మెరకముడిదాం మండలం ఎం రావివలస గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు గురువారం నాడు పోస్టు కార్డులు ద్వారా సందేశం పంపారు. చంద్రన్న యోగక్షేమాలు కోరుతూ ఉత్తరాన్ని రాజమండ్రి సెంట్రల్ జైలు చిరునామాకు పంపించారు. ఇన్నాళ్లు మీరు మాకు అండగా ఉన్నారు ఇప్పుడు మేము మీకు అండగా ఉంటామని ఉత్తరంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి సన్యాసినాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను రాజకీయ కక్షసాధింపులో భాగంగా అన్యాయం గా అరెస్టు చేశారని ఆయన అన్నారు. అవినీతి, అక్రమాలు అంటూ తెలియని వ్యక్తిని అరెస్టు చేయటం హేయమైన చర్య అని ఆయన విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రం అభివృద్ధికి కృషి చేసిన మహెూన్నతమైన వ్యక్తి చంద్రబాబు నాయుడు అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు పిన్నింటి అప్పలనాయుడు గారు, కన్వీనర్లు యడ్ల.తవిటి నాయుడు, పిన్నింటి.సూర్యనారాయణ,కార్యాకర్తలు, యువకులు పాల్గొన్నారు.

జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులుకు గిరిజన సంఘాల వినతి

విశాలాంధ్ర - కురుపాం : పార్వతీపురం మన్యం జిల్లాలో గిరిజన సంక్షేమ పాఠశాలలు, వసతి గృహాలు సమస్యలు పై గిరిజన విద్యార్థిసంఘం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు అనంత్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా రమేష్, సురేష్ ,కామేష్ ,మురళి ,భాగ్యరాజు మాట్లాడుతూ పార్వతీపురం ఐటిడిఎలో గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని, గిరిజన సంక్షేమ వసతి గృహాలకు గత విద్యా సంవత్సరం నుండి డైట్ (బోజనాలు) బిల్లులు చెల్లించలేదని వెంటనే ప్రభుత్వం బిల్లులు చెల్లించాలనీ, ఆశ్రమాలలో గతంలో పనిచేసిన ఆదివాసీ ఆరోగ్య సిబ్బందిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, డైట్ చార్జీలు పెంచాలనీ, విజయనగరం ఉమ్మడి జిల్లా లో ఐటిడిఎ పీఓ గారితో గిరిజన ఆశ్రమాలలో పర్యావేక్షణలు చేయాలి ఏకలవ్య పాఠశాల వసతి గృహాల భవనాలు పూర్తి స్థాయిలో నిర్మాణాలు చేపట్టాలి గురుకులాల్లో అధనంగా భవనాలు నిర్మించాలని, గిరిజన ఆశ్రమాలలో పనిచేస్తున్న దినసరి వేతనాల ఉద్యోగాలకు పర్మినెంట్ చేయాలనీ, గిరిజన ఆశ్రమాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ గుమలక్ష్మీపురం ఏకలవ్య పాఠశాల లో కలిసి వినతిపత్రం అందజేశామని తెలిపారు.

కె.వెంకటాపురంలో వైయస్ఆర్ పొలం బడి

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని కె.వెంకటపురం గ్రామంలో గురువారం డాక్టరు వైఎస్సార్ పొలంబడి కార్యక్రమంను ఏఓఅవినాష్ ఆద్వర్యంలో నిర్వ హించారు. ఈకార్యక్రమంలో ద్రవ జీవామృతం తయారుచేసే విధానం మరియు వాటిఉపయోగాలను రైతులకు తెలియచేశారు. ద్రవ జీవామృతం కోసం 200 లీటర్ల నీటిలో 2కేజీల బెల్లం, 2కేజీల పప్పు దినుసుల పిండి, పేడ 10కేజీలు, గోవు మూత్రం 10 లీటర్లు, పుట్టమట్టి ఒక కేజివేసి 48 గంటలు నిల్వ చేసుకోవాలన్నారు. తర్వాత వరి పొలానికి పారే నీటిల కాని లేదా పిచికారి చేసుకోవచ్చన్నారు. దీని వలన భూమి సారవంతమయి, తెగుళ్ల నివారణకు ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పొలంబడి రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులకు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు

విశాలాంధ్ర - పార్వతీపురం : జాతీయ గిరిజన తెగలు కమీషన్ సభ్యులు అనంత నాయక్ పార్వతీపురం మన్యంజిల్లా పర్యటనకు గురువారం విచ్చేసిన సందర్భంగా మండలంలోని ఉల్లిబద్ర అతిథిగృహంవద్ద జిల్లా కలెక్టర్ మరియు ఐటీడిఏ చైర్మన్ మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణుచరణ్, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, జిల్లాగిరిజన సంక్షేమ, సాధికారిత అధికారి కె శ్రీనివాసరావు ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. ఈసందర్భంగా గిరిజన అభ్యున్నతి కోసం జిల్లాలో చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వివరించారు.

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సూరయ్య

విశాలాంధ్ర - పాచిపెంట : ఈ నెల 25 నుంచి 26 27 తేదీలలో బాపట్ల పట్టణంలో జరిగే ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి గరుగుబిల్లి సూరయ్య జిల్లా సహాయ కార్యదర్శి ధర్మవరపు పైడిశెట్టి,గిరిజన సంఘం జిల్లా నాయుకులు జన్ని రాము పిలుపునిచ్చారు, పాచిపెంట మండల ములో గురునాయుడు పేటలో లో సిపిఐ, ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ, సాగుభూములు పంపిణీ ఇళ్ల స్థలాల పంపిణీ, సామాజిక న్యాయం ఉపాధి సాధన కోసం వ్యవసాయ కార్మిక సంఘం కృషి చేస్తుందని అన్నారు. వ్యవసాయమే ప్రధాన వృత్తిగా ఉన్న మన రాష్ట్రంలో గ్రామీణ ప్రజల్లో అత్యధికలు వ్యవసాయ కూలీలుగా జీవి స్తున్నారనీ, వీరిలో గిరిజనులు దళితులు మైనారిటీలు వెనుకబడిన కులాల తదితర పేదలు చెమటోడ్చి కష్టించి పనిచేసే శ్రమ దేశ సంపదకు మూలమన్నారు., కరువు కోరల్లో కొట్టు మిట్టాడుతూ తరతరాలుగా అనచివేతకు గురవుతూ అంటరానితనం లాంటి సాంఘిక పీడన న్యాయమైన కూలి రేట్లు ఇవ్వని భూస్వామ్య పెత్తందారి దోపిడీల నుండి విముక్తి కోసం సాంఘిక న్యాయం కోసం వ్యవసాయ కార్మిక సంఘం కృషి చేస్తుందని అన్నారు. సంఘం ఆవిర్భవించి తెలుగు నాట ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘంగా విస్తరింపబడి జమీందారీ జాకీర్దారి విధానాల రద్దుకు భూస్వామే పెత్తందారి దౌర్జన్యాల వ్యతిరేకంగా న్యాయమైన కూలి రేట్లు సాధనకు భూమికోసం భుక్తి కోసం సామాజిక గౌరవం కోసం దున్నేవాడిదే భూమైన నినాదంతో అనేక పోరాటాలు నిర్వహిస్తున్నమన్నరు. సుపరిపాలన కోసం భూస్వాములకు వ్యతిరేకంగా గ్రామీణ శ్రమజీవుల సమీకరించి వారిని చైతన్యపరిచి మహెూజ్వాల పోరాటాలను నిర్వహించి విజయాలను సాధిస్తుందన్నారు. అన్ని రకాల బంజర భూములు మిగిలి భూములు కోసం ప్రత్యక్ష భూ పోరాటాలు నిర్వహించి లక్షలాది ఎకరాలను సాధించడం జరుగుతుందనీ అన్నారు. చట్టబద్ధంగా భూస్వాముల మిగులు భూములను పేదలకు దక్కాలని భూసంస్కరణల యాత్ర నిర్వహించి చట్టంగా సాధించిన ఘనత ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కి మిగిలింది మిగులు భూముల కోసం అటవీ భూమి అన్యా క్రాంతం కాకుండా రక్షించేందుకు రాష్ట్రవ్యాప్త స్వతంత్ర ఐక్య ప్రత్యక్ష భూపోరాటాలు నిర్వహిస్తున్నది, ఇతర సంఘాలతో కూలి పోరాటలు సాగించింది ఐక్య భూ పోరాటలు నిర్వహించిన ఫలితంగానే కోనేరు రంగారావు భూ కమిటీ చేసిన సిఫార్సుల ప్రభుత్వంతో ఆమోదింపడం చేసుకో జరుగుతుంది. నేటికీ ఈ భూ ఉద్యమాలు నిరంతరం కొనసాగిస్తుంటే ఫలితాలు కూడా గ్రామీణ కష్టజీవులకు అందిస్తున్నది, సామాజిక న్యాయం పీడిత వర్గాలపై జరుగుతున్న అత్యాచారాలను దౌర్జన్యాయలను అరికట్టే విధంగా అనేకమార్లు వ్యవసాయ కూలీలతో చారిత్రాత్మకమైన పోరాటం నడుపుతుంది, ఈనెల 25 నుండి 27 వరకు బాపట్ల నగరంలో జరిగిన మహాసభల్లో భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ రూపొందిస్తామని అన్నారు, 25వ తేదీ జరిగే కూలిదండు మహాప్రదర్శనకు ప్రజలందరూ తరలిరావాలని సందర్భంగా పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో నాయకులు తోట జీవన్, పువ్వుల ప్రసాదు, కూరంగి గోపి ఎస్ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్య సాధన కోసం కష్టపడి చదవండి

జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు అనంత్ నాయక్ పిలుపు

విశాలాంధ్ర, గుమ్మలక్ష్మీపురం/పార్వతీపురం : విద్యార్థిదశ నుండి ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష్య సాధనకు కష్టపడి చదివి దాన్ని సాధించడంలో జీవితానికి ఒక నిర్వచనం ఉంటుందని జాతీయ షెడ్యూలు తెగల కులాలు కమీషన్ సభ్యులు అనంత నాయక్ అన్నారు. గురువారం పార్వతీపురం మన్యంజిల్లా పర్యటనలో భాగంగా నేరుగా ఆయన గుమ్మలక్ష్మీపురం మండలంలోని ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాల, నీలకంఠాపురం గిరిజన సంక్షేమ బాలికోన్నత పాఠశాలలను సందర్శించారు. విద్యాబోధన, పాఠశాల, వసతిగృహంలోని మౌలిక సదుపాయాలకల్పనపై విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. తానుకూడా ఆశ్రమ పాఠశాలలో చదివినట్లు వెల్లడించి తన అనుభవాన్ని వివరించారు.విద్యా పరిజ్ఞానంతో పాటు గిరిజన తెగల సంస్కృతులు, సాంప్రదాయాలు, ఎంతవరకు గిరిజన సాంప్రదాయ నృత్యాలపై మక్కువ ఉన్నది అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులు ప్రతీఏటా నిర్వహించే గిరిజనోత్సవాల్లో సవర, కందికొత్తలు నృత్యాలు ప్రదర్శిస్తున్నట్లు తెలపడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. షెడ్యూలు తెగలలో ఎంతమంది విద్యార్థులు ఉంటున్నారని అడగ్గా సవర, కొండదొర, సవర వంటి వర్గాల విద్యార్థులు ఎక్కువమంది విద్యను అభ్యసిస్తున్నట్లు ఐటీడిఏ ప్రాజెక్టు అధికారి సి.విష్ణుచరణ్ వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నతమైన లక్ష్యాలు నిర్దేశించుకొని సాధనకు కఠోర దీక్షను అలవర్చుకోవాలన్నారు. విద్యతోనే జీవన ప్రమాణాలు, కుటుంబ వికాసం సాధ్యమని విద్యార్థులలో ప్రేరణ కల్పించారు. ప్రభుత్వం నాణ్యమైన విద్యకు కల్పిస్తున్న వసతులను, పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతకు ముందు ఏకలవ్య గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన వైజ్ఞానిక, పుస్తక, గిరిజన సాంప్రదాయ కళా ఆకృతులు, చేతివృత్తి అల్లికలు, డిజిటల్ బోధన బోర్డులు,ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా కానుక కిట్లు, యూనిఫామ్ లు వంటి తదితర ప్రదర్శనలు తిలకించి సంతృప్తిని వ్యక్తం చేశారు. బోజనశాల, డార్మేటరి, పాఠశాల నిర్వహణ పరిశీలించి సంతృప్తి చెందారు. అనంతరం గుమ్మలక్ష్మి పురం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పరిశీలించారు. ఎంత మంది వైద్యులు విధులు నిర్వహిస్తున్నారని, మందులు నిల్వలు, ఆసుపత్రి నిర్వహణ వంటి వివరాలపై ఆరాతీశారు. వెనుకబడిన ప్రాంతాలైనందున మెరుగైన వైద్యసేవలు అందించేందుకు వైద్యులు సమయపాలన పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి విష్ణు చరణ్, కమీషన్ సభ్యులు - సంచాలకులు జయంత్ జె సరోడే, స్పెషల్ రిపోర్టర్ రాధాకాంత త్రిపాఠి, రీసెర్చ్ ఆఫీసర్ ఆర్.ఎస్. మిశ్రా, ప్రైవేట్ సెక్రెటరీ పి.కె.పరిడా, ట్రైబల్ రీసెర్చ్ మిషన్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ జి.చినబాబు, డా.చుక్కా నాగరాజు, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి కె శ్రీనివాసరావు, గిరిజన సహకార సంస్థ డివిజనల్ మేనేజర్ మహేంద్ర కుమార్ పాల్గొన్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్టు నుండి బయిటకు రావాలని బేబీనాయన ఆద్వర్యంలో నేడు పాదయాత్ర

విశాలాంధ్ర - బలిజిపేట : టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నుంచి త్వరగా బయటకు రావాలని, ఆయనక్షేమం కోరుతూ శుక్రవారం బొబ్బిలికోట నుండి సింహాచలం దేవస్థానంవరకు కాలినడకన టీడీపీ బొబ్బిలి నియోజక వర్గ ఇంచార్జి, మాజీ మున్సిపల్ చైర్మన్, బొబ్బిలిరాజు బేబీనాయన ఆద్వర్యంలో శుక్రవారం నిర్వహించే పాదయాత్రకు సంఘీభావంగా టీడీపినేతలు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని టీడీపి నియోజకవర్గ నేత వాడాడ రాము పిలుపు నిచ్చారు.గురువారం ఆయన బేబీ నాయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. బేబీనాయన ఆద్వర్యంలో జరుగనున్న ఈపాదయాత్ర శుక్రవారం ఉదయం 8:30 నిమిషాలకు కోటనుండి బయలుదేరి వేణుగోపాలస్వామి వారి ఆలయంకు చేరుకొని పూజాకార్యక్రమాలు నిర్వహించి వేణుగోపాలస్వామి వారి ఆశీస్సులు తీసుకొని బయలుదేరడం జరుగుతుందన్నారు.బేబీనాయన అడుగు జాడల్లో నడిచే అవకాశాన్ని ప్రతీఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబుకు సంఘీభావాన్ని మనమంతా తెలుపుదామన్నారు.బొబ్బిలిరాజుల ఇలవేల్పు శ్రీవేణుగోపాల స్వామి వారు, ఉత్తరాంధ్ర ప్రజలఇలవేల్పు శ్రీలక్ష్మి నృసింహస్వామి ఆశీస్సులతో బాబుకు బెయిల్ మంజూరుతోపాటు క్షేమంగా బయటకు వస్తారని ఆయన తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలుగా ఆర్‌బికెలు

విశాలాంధ్ర - పార్వతీపురం : జిల్లాలో ఉన్న ప్రతీ రైతు భరోసా కేంద్రాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రంగా గుర్తించి ప్రభుత్వం ద్వారా ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు తెలిపారు.ఖరీఫ్ 2023 - 24 సీజనుకు సంబంధించి పార్వతీపురం మన్యంజిల్లాలో ధాన్యము కొనుగోలు ప్రక్రియ ప్రారంభం అగుచున్న తరుణంలో ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైతు కళ్ళం నుంచి లేదా ప్రభుత్వము నిర్దేసించిన ప్రదేశము నుంచి యాదృచ్ఛికంగా ఎంపిక చేయసిన మిల్లుకు వెంటనే తరలించడం జరుగుతుందని ఆయన చెప్పారు. దీనికి సొంత వాహనాలు కలిగిన యజమానులు లేదా రైతులు తమ వాహనాలను వినియోగించవచ్చని, అయితే ఆ వాహనాలకు వాటి యజమానులే సొంతంగా జి.పి.ఎస్ పరికరాలను అమర్చుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

అటువంటి వాహనదారులు మాత్రమే ధాన్యం రవాణాలో పాల్గొనుటకు అర్హత పొందుతారని ఆయన పేర్కొన్నారు. ధాన్యం రవాణాలో పాల్గొనుటకు ఆసక్తి గల వాహన యజమానులు ఈ నెల 22వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించే సమావేశానికి హాజరు కావాలని కోరారు. ఈసమావేశంలో ధాన్యము రవాణాకు సంబంధించిన నియమనిబంధనలు, చెల్లించు ధరలు గూర్చి పూర్తి వివరాలు తెలియజేయడం జరుగుతుందని ఆయన వివరించారు. వాహన యజమానులు తమ వాహన వివరాలను జిల్లా పౌర సరఫరాల మేనేజర్ కార్యాలయము, పార్వతీపురంలో సమర్పించి, వాహన వివరాలను అక్టోబరు 15వ తేదీలోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన కోరారు.

గురజాడ గృహం అభివృద్ధికి జెడ్‌పి నిధులు : చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర - విజయనగరం : గురజాడ నడయాడిన నేల పై జన్మించడం పూర్వ జన్మ సుకృతమని , అటువంటి మహనీయుని గృహం నందు వారు వినియోగించిన వస్తువులను తాకడం అదృష్టమని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు పెర్కొన్నారు. మహాకవి గురజాడ 161 వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. గురజాడ స్వగృహం నందు వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి, జ్యోతి ప్రకాశనం గావించి జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ మయూర్ అశోక్, గురజాడ కుటుంభ సభ్యులు ప్రసాద్, ఇందిర, గురజాడ అభిమానులు పెద్ద సంఖ్య లో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు . అనంతరం గురజాడ రచించిన దేశమంటే మట్టి కాదోయి గేయాన్ని ఆలపిస్తూ పెద్ద సంఖ్యలో విద్యార్థులతో గురజాడ జంక్షన్ వరకు గురజాడ వినియోగించిన వస్తువులతో ర్యాలీ గా సాగి గురజాడ విగ్రహానికి పూల మలాలంకరణ గావించారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ గురజాడ వారు చెప్పిన సొంత లాభం కొంత మానుకొని పొరుగువానికి సాయపడవోయి అనే మాటలను ప్రభుత్వం స్వీకరించి అభివృద్ధి చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. తన రచనల ద్వారా దేశ భక్తిని పెంపొందించాలని 161 ఏళ్ల క్రితమే జాతికి దిశా నిర్దేశం చేసిన వ్యక్తి గురజాడ అని, ఇటీవల దేశ ప్రధాని మోడీ గారి నోట గురజాడ మాటలు వినిపించాయని గుర్తు చేసారు. అనేక మంది సందర్శకులు లైబ్రరీ కి వస్తున్న దృష్ట్యా వారి సౌకర్యార్థం లైబ్రరీ లో మౌలిక వసతుల కల్పనకు జిల్లా పరిషత్ నుండి నిధులను సమకూర్చనున్నట్లు చైర్మన్ తెలిపారు. అందుకోసం ఒక కమిటీ ని ఏర్పాటు చేసి, ఏమేమి అవసరం అవుతాయో నివేదిక తయారు చేయాలని కలెక్టర్ కు కోరారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ గురజాడ చిర స్మరనీయులని, వారి రచనలు ఎన్ని తరాలకైనా అనుసరనీయమని, ఎప్పటికీ నిలిచి ఉంటాయని అన్నారు. గురజాడ గృహాన్ని ఇటీవలే పెయింటింగ్స్ వేయించి కొంత మేరకు అభివృద్ధి చేయడం జరిగిందని, అందుకు అదృష్టంగా భావిస్తున్నాని అన్నారు. గురజాడ గృహం లో గురజాడ వినియోగించిన వస్తువులను , గురజాడ స్టాంప్ ను చేతి రాతలను, కళ్ళద్దాలను, గురజాడ సేకరించిన పుస్తకాలను , ఎక్సిబిషన్ రూమ్ లో గురజాడ సమకాలీన కవులు, మేధావుల చిత్ర పటాలను చైర్మన్, కలెక్టర్ సందర్శించి, విజిటర్స్ రిజిస్టర్ లో సంతకాలు చేసి గురజాడ గృహాన్ని సందర్శించినందుకు గర్వంగా ఉందని రాసారు. గోల్డెన్ హెరిటేజ్ అఫ్ విజయనగరం వారి వితరణతో గురజాడ గృహంలో సందర్శకుల దాహార్తిని తీర్చడానికి ఏర్పాటు చేసిన ఆర్.ఓ ప్లాంట్‌ను కూడా చైర్మన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో నగర మేయర్ విజయలక్ష్మి , సహాయ కలెక్టర్ వెంకట త్రివినాగ్ , మున్సిపల్ కమీషనర్ శ్రీరాములు నాయుడు, జిల్లా పర్యాటక అధికారి లక్ష్మి నారాయణ, డిఐ పి.ఆర్ ఓ దున్నా రమేష్, తహసిల్దార్ కోరాడ శ్రీనివాస రావు, గురజాడ సమాఖ్య ప్రతినిధులు కాపుగంటి ప్రకాష్, సూర్య లక్ష్మి, గోపాల రావు, కృష్ణాజి సంగీత కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

ఆసుపత్రి వ్యర్థాల నిర్వహణ అత్యంత కీలకం : కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర - విజయనగరం : ఆసుపత్రి వ్యర్థాల నిర్వహణ అత్యంత కీలక ప్రక్రియ అని, ప్రజారోగ్యానికి భంగం కలగకుండా వీటిని జాగ్రత్తగా తరలించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి స్పష్టం చేశారు. భద్రంగా సురక్షితమైన ప్రదేశానికి ఆసుపత్రి వ్యర్థాలను తరలించి, వాటిని విభాగాల వారీగా వేరుచేసి సమర్ధవంతంగా తొలగించే ప్రక్రియపై ప్రతీఒక్కరూ దృష్టి పెట్టాలని సూచించారు. బయో మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జిల్లా పర్యవేక్షక కమిటీ సమీక్షా సమావేశం గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగింది. ఆసుపత్రి వ్యర్థాల నిర్వహణకు జిల్లాలో తీసుకున్న చర్యలను పొల్యూషన్ ఇంజనీర్ బిబి సరిత వివరించారు. ప్రతి ఆసుపత్రిలో నిర్దేశిత రంగుల్లో ప్రత్యేక చెత్త బుట్టలను ఏర్పాటు చేసి, వ్యర్థాలను వాటిల్లోనే వేయాల్సి ఉంటుందని చెప్పారు. అనుమతి పొందిన సంస్థ ద్వారా 48 గంటల్లోగా చెత్తను భద్రంగా తరలించడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ, ప్రయివేటు ఆసుపత్రులతోపాటు, ప్రభుత్వ ఆసుపత్రులు కూడా వ్యర్థాల నిర్వహణపై దృష్టి పెట్టాలని సూచించారు. ఆసుపత్రి వ్యర్థాలు బయటి వ్యర్థాలతో కలిపి ఎక్కడికక్కడ పడేస్తే, వివిధ

రకాల వ్యాధులు ప్రభలే అవకాశం ఉంటుందన్నారు. అందువల్ల వీటి నిర్వహణకు ప్రత్యేక ప్రక్రియను పాటించాలని, ఖచ్చితంగా నిబంధనలను అమలు చేయాలని ఆదేశించారు. దీనికోసం ఆసుపత్రుల సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని సూచించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, మున్సిపాలిటీ, వైద్యారోగ్య శాఖ సంయుక్తంగా ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని చెప్పారు. శిక్షణ ఇచ్చిన తరువాత ఆసుపత్రులను తనిఖీ చేసి నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ విషయంలో ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని, నిర్లక్ష్యం వహించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ వెంకట త్రివినాగ్, మున్సిపల్ కమిషనర్లు, వైద్యారోగ్యశాఖల అధికారులు, వివిధ ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రుల ప్రతినిధులు పాల్గొన్నారు.

రీ సర్వే డాక్యుమెంటేషన్ వేగవంతం చేయాలి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : రీ సర్వే డాక్యుమెంటేషన్ వేగవంతం చేయాలని ఆర్డియంఎ నాగరాజు అన్నారు.ఆంధ్రప్రదేశ్ అర్బన్ రీ సర్వేలో భాగంగా పార్వతీపురం పట్టణంలో జరుగుతున్న అర్బన్ రీ సర్వేను పరిశీలించడానికి గురువారం వచ్చారు. ఇందులో భాగంగా గ్రౌండ్ ట్రూతింగ్ డాక్యుమెంటేషన్ తక్కువగా కలెక్ట్ చేస్తున్నారని దానిని వేగవంతం చేసి ఈ నెల చివర నాటికి పూర్తి చేయాల్సిందిగా ఆదేశించారు. పట్టణంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులకు పారిశుద్ధ్య విభాగం వారికి కొన్ని సూచనలు చేశారు.క్లాప్ యూజర్ ఫీజులను పూర్తిస్థాయిలో వసూలు చేయాలని మరియు డోర్ టు డోర్ సాగరగేషన్ చెయ్యాలని ఆదేశించారు. వాటర్ చార్జెస్ యొక్క వసూలు తక్కువగా ఉందని దీనిమీద ప్రత్యేక డ్రైవ్ లను పెట్టి వాటర్ చార్జెస్ ను పూర్తిస్థాయిలో వసూలు చేసే విధంగా ప్రణాళికలను సిద్ధం చేయాల్సిందిగా రెవెన్యూ డిపార్ట్మెంట్ వారికి ఆదేశించారు. ఈ సమావేశంలో కమిషనర్ అప్పలనాయుడు, రెవెన్యూ ఆఫీసర్ రుబెన్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కనకారావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ నారాయణరావు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ మురళి, సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజన గ్రామంలో ఘరానా మోసం

పోలీసులమని చెప్పి బంగారం, నగదు దోపిడీ

విశాలాంధ్ర - సాలూరు రూరల్ : మండలంలో కొదమ పంచాయతీ కోడంగివలస గ్రామంలో గిరిజనుల ఇండ్ల లోకి బుధవారం రాత్రి నలుగురు గుర్తు తెలియని దుండగులు చొరబడి పోలీసులమని చెబుతూ దౌర్జన్యానికి పాల్పడ్డారు. గ్రామంలో చోడిపల్లి. సుకిలి, బొందురు వద్ద నుండి నగదు,బంగారం దోచు కున్నారు. గ్రామంలో ఉన్న మగవారిపై కర్రలతో దాడి చేస్తూ భయభ్రాంతులకు గురిచేశారు.సుకిల వద్ద నుండి 18 గ్రాముల బంగారు గొలుసు, 20 వేల నగదు, బొందురు నుండి 6 గ్రాముల బంగారం, 20 వేల నగదు ఎత్తుకెళ్లినట్లు గిరిజన నాయకుడు చోడిపల్లి. బీసు తెలిపారు. ఈ మేరకు బీసు ఆధ్వర్యంలో కోడంగివలస గ్రామానికి చెందిన బాధిత గిరిజనులు గురువారం సాలూరు రూరల్ పోలీస్ స్టేషను లో పిర్యాదు చేశారు. పిర్యాదు అందిన వెంటనే రూరల్ సిఐ ధనుంజయ నాయుడు,రూరల్ ఎస్ఐ ప్రయోగమూర్తి గ్రామానికి చేరుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

గిరిజన సమస్యలు పరిష్కారం చేయండి

విశాలాంధ్ర - పార్వతీపురం : గిరిజన ప్రాంతాల్లో ఉండే సమస్యలు పరిష్కారం చేయాలని పలు గిరిజన సంఘాలు నేతలు జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు అనంత్ నాయక్ కు విన్నవించారు. గురువారం జిల్లా పర్యటనకు విచ్చేసిన జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గిరిజనసంఘాల నుండి వినతులు స్వీకరించారు. ఏకలవ్య మోడల్ రెసిడేన్సియల్ పాఠశాలలకు పూర్తి స్థాయిలో భవనాలు నిర్మాణాలు చేపట్టాలని, విద్యార్థులు, సిబ్బంది అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఏనుగుల సమస్యలు పరిష్కారం చేయాలని, పూర్ణపాడు - లాబేసు వంతెన నిర్మాణం జరగాలని,1/70 చట్టం అమలు జరగాలని, త్రాగు నీటి సమస్య, గిరిజన ప్రాంత పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. బోయ, వాల్మీలను గిరిజన తెగలలో చేర్చకూడదని, గిరిజన యూనివర్సిటీ గిరిజన విద్యార్థుల కోసం ప్రత్యేక నోటిఫికేషన్ ఇవ్వాలని గిరిజన సంఘనా యుకులు వినతులు ఇచ్చారు. ఐటిడిఏ పాలక మండలి సమావేశం నిర్దిష్ట సమయంలో జరగడం లేదని, నిధులు గిరిజనుల కోసమే ఖర్చు చేయాలని, బెంతు ఒరియా కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చరాదని, ఎస్టీ ప్రాంతంలో ఉద్యోగాలు ఎస్టీ లతోనే భర్తీ చేయాలని మంజూరు చేయాలని కోరారు.

జి.బి. అప్పారావు కాంస్య విగ్రహ ఏర్పాటుకు చర్యలు

దాదాపు రూ.10 లక్షలతో విగ్రహ ఏర్పాట్లు చేస్తున్న కమిటీ

విశాలాంధ్ర - జామి : స్వాతంత్ర్య సమర యోదుడు, బిసి నాయకుడు స్వర్గీయ గొర్రిపాటి బుచ్చిఅప్పారావు విగ్రహాన్ని తాటిపూడి రిజర్వాయర్ వద్ద ఏర్పాటు చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఇప్పటికే ఈవిగ్రహ ఏర్పాటు నిమిత్తం జామి మండల పార్టీ అధ్యక్షుడు గొర్లె రవికుమార్ అధ్యక్షతన 17మందితో ఒక కమిటీని ఏర్పాటు చేసారు. ప్రస్తుతం ఈకమిటీ సభ్యులు జిబి అప్పారావు విగ్రహ ఏర్పాట్ల పనులలో బిజీగా ఉన్నారు. అందులో భాగంగా తూర్పుగోదావరి జిల్లాలోని కొత్తపేటలో ప్రసిద్ధి చెందిన ఆర్టిస్ట్ వద్ద చర్చలు జరిపారు. ఏడున్నర అడుగుల జిబి అప్పారావు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు కమిటీ నిర్ణయించింది. స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్యతో ఈవిషయమై ఇప్పటికే కమిటీ చర్చించింది. విగ్రహానికి దాదాపు 7.50లక్షలు ఖర్చు అవుతుందని, మొత్తం ఈకార్యక్రమానికి రూ.10లక్షలు ఖర్చు కాగలదని అంచనా వేస్తున్నారు. రెండు నియోజకవర్గాల రైతులకు సాగునీటి అందించేందుకు జిబి అప్పారావు చేసిన కృషి ఫలితంగా నాడు తాటిపూడి రిజర్వాయర్ నిర్మితమైందని, ఆయన రుణాన్ని ఎన్నటికీ రైతాంగం తీర్చుకోలేనిదని కమిటీ సభ్యులు అంటున్నారు. తమవంతు బాధ్యతగా ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని చెబుతున్నారు.

సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో గురజాడ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : స్థానిక తోట పాలెం లో గల సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో మహాకవి గురజాడ వెంకట అప్పారావు జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కౌముది పరిషద్, కోశాధికారిగా పని చేసిన కె.శారద ప్రసాద్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా కళాశాల సంచాలకులు డాక్టర్ మజ్జి శశి భూషణ రావు గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతిప్రజ్వలన చేశారు. విద్యార్థులు గురజాడ వారి గేయాలను ఆలపించి ఆయన విశిష్టత తెలిపారు అనంతరం. శశి భూషణ రావు మాట్లడుతూ విద్యార్థులు మహనీయులను గూర్చి తెలుసుకొని వారి అడుగు జాడలలో నడవాలని అన్నారు. తరువాత కళాశాల తెలుగు ఆచార్యులు కె. వి. కృష్ణ మూర్తి గురజాడ విజయనగరం లో ఎలా ఉండేవారో విద్యార్థులకు వివరించారు. శారద ప్రసాద్ గురజాడ వారి రచనలు సమాజం లో ఎలా ప్రభావితం చేస్తాయో వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి సాయి దేవ మణి మాట్లాడుతూ గురజాడ అప్పారావు వంటి మహనీయులను స్మరిస్తూ స్ఫూర్తిని పొంది విలువలతో కూడిన జీవితాన్ని పొందాలని కోరారు. ఈ కార్యక్రమం లో కళాశాల ఎన్‌యస్‌యస్ అధికారి. సూరపు నాయుడు, అధ్యాపకులు పాల్గొన్నారు.

గురుకులంలో 473 మంది విద్యార్థులకు రక్త పరీక్షలు

విశాలాంధ్ర - వేపాడ : మండల కేంద్రం వేపాడ శివారు బక్కునాయుడు పేటలో గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురు కులం పాఠశాలలో గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యసిబ్బంది 473మంది విద్యార్థులకు రక్తపరీక్షలు నిర్వహించారు. ఆస్పత్రి వైద్యాధికారిణి డాక్టర్ ధరణి ఆదేశాల మేరకు సిహెచ్ ఓ ఆంజనేయులు సారథ్యంలో వైద్యసిబ్బంది సహకారంతో రక్తపరీక్షలు జరిపారు. హిమో గ్లోబిన్ శాతాన్ని పరిశీలించి ఉచితంగా మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ టిఎం ఫ్లోరెన్స్, వైస్ ప్రిన్సిపాల్ ఉషారాణి, పాఠశాల స్టాఫ్ నర్స్ శారద, వైద్యసిబ్బంది, టీచర్లు పాల్గొని సహకరించారు.

విద్యార్థుల స్థూల నమోదు నిష్పత్తి పెంచాలి

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని పాటశాలలో విద్యార్థుల స్థూల నమోదు నిష్పత్తి (జిఈఆర్) పెంచేందుకు సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపిడిఓ ఎంఎల్ఎన్ ప్రసాద్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు సమగ్ర శిక్షా అభియాన్ అధికారులు, మండల విద్యాశాఖాదికారితో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. బడిబయట పిల్లలు ఉండరాదని, శతశాతం పిల్లల హాజరు ఉండాలని కోరారు. జిఈఆర్ గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు సూరి దేముడు, మువ్వల వెంకట రమణలు, 20 మంది వెల్ఫేర్ సహాయకులు పాల్గొన్నారు.

త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలి : గ్రామాల్లో నిర్మాణాలు జరుగుతున్న సచివాలయాలు, ఆర్బికేలు, వెల్ నెస్ కేంద్రాలతో పాటు జగనన్నకాలనీ ఇళ్లు, జిజి ఎంపి పనులు, తదితర అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తిచేయాలని ఎంపిడిఓ ప్రసాద్ కోరారు.గురువారం సాయంత్రం ఆయన ఇంజినీరింగ్ సహయకులతో సమావేశాన్ని నిర్వహించి పలు అంశాలపై మాట్లాడారు.

బాపట్లలో బికెఎంయు రాష్ట్ర మహాసభలు

విశాలాంధ్ర - చీపురుపల్లి : సాగు భూములు,సామాజిక న్యాయం, ఉపాధి సాధన కోసం ఈ నెల 25 నుంచి 27వరకు గుంటూరు జిల్లా బాపట్లలో ఆంధ్రప్రదేశ్ వ్యవ సాయ కార్మిక సంఘం (బి.కె.ఎం.యు) ఆధ్వర్యంలో 22వ రాష్ట్ర మహా సభలు నిర్వహించడం జరుగుతోందని వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి పురం అప్పారావు తెలిపారు. ఈ మేరకు మహా సభల వాల్ పోస్టర్ ను స్థానిక ఎఫ్‌సిఐ గొడౌన్ వద్ద గురువారం ఆవిష్కరించారు. మహా సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెల్లి తాతారావు,మంత్రి సూర్య నారాయణ, జమ్ము ఆదినారాయణ, వెంపడాపు శ్రీరాములు పాల్గొన్నారు.

శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురజాడ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్(డిస్ట్రిక్ట్-102) ఆధ్వర్యంలో అయ్యన్నపేట జంక్షన్ వద్దనున్న నడక మైదానంలో క్లబ్ అధ్యక్షులు చెల్లూరి శ్రీనివాసరావు (సి.హెచ్.రమణ) గురువారం మహాకవి గురజాడ అప్పారావు జయంతిని నిర్వహించారు. ముందుగా క్లబ్ సభ్యులు గురజాడ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ 102 గవర్నర్ కర్రోతు సత్యం మాట్లాడుతూ జనుల భాషకు పీటవేసి,భావితరాలకు బాటవేసిన కవితావిశారధుడు, గురజాడ అని అన్నారు. అనంతరం క్లబ్ గౌరవ అధ్యక్షులు, ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ ఎ.ఎస్. ప్రకాశరావు మాష్టారు పుట్టినరోజు సందర్భంగా క్లబ్ సభ్యులు, విజయనగరంలో ఉన్న వాకర్స్ క్లబ్ ప్రతినిధులు, వాకర్స్ ఉద్యమకారులు అందరూ భారీగా హాజరయ్యి ఘనంగా సత్కరించారు.

సీతంలో జిల్లా స్థాయి యువజనోత్సవాలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ కమీషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశముల మేరకు జిల్లాలో జిల్లా స్థాయి యువజనోత్సవాలు, సీతం ఇంజనీరింగ్ కళాశాల నిర్వహించారు.ఈ యువజనోత్సవాలలో భాగంగా సాంస్కృతిక విభాగము లో జానపద నృత్యాలు, జానపద గీతాలు జీవిత నైపుణ్య విభాగము లో స్టోరీ రైటింగ్, డిక్లమేషన్, ఫోటోగ్రఫి, యువ కృతి, డిజిటల్ ఇండియా మొదలగు 15 అంశాలులో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 15-29 సంవత్సరముల మధ్య వయస్సున్న యువతీ యువకులు ఉత్సా హంగా పాల్గొన్నారు.ఈ కార్య క్రమానికి సెట్విజ్ కార్యనిర్వహణ అధికారిగా బి రామ్ గోపాల్ వ్యవ హరిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా అతిథిగా విచ్చేసిన బ్రహ్మ కుమారీస్ సిస్టర్ అన్నపూర్ణ మాట్లా డుతూ యువత మానసికంగా, శారీరకంగా దృఢంగా మారడానికి ధ్యానం చేయడం మంచిదని, అలాగే మంచి విషయాలపై ఏకాగ్రత పెరగడానికి ధ్యానం ఉపయోగ పడుతుందని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు కళాశాల నుంచి చదువు, వివేకం నేర్చుకోవాలని సామర్థ్యాలు పెంపొందించుకోవాలని,మెప్మా డైరెక్టర్ సుధాకర్ కోరారు. సామాజిక రుగ్మతలు పారద్రోలిన గురజాడ వారి జయంతి రోజున, ఈ యువజనోత్సవాలు జరగడం చాలా ఆనందదాయకంగా ఉందని, స్కిల్ డెవలప్మెంట్ కో-ఆర్డినేటర్ గోవిందరాజు అభిప్రాయ పడ్డారు. విద్యార్థులంతా సమాచార నైపుణ్యాలు పెంచుకోవాలని, వయోజన విద్య,డిప్యూటీ డైరెక్టర్, సోమేశ్వరావు కోరారు. నెహ్రూ యువజన కేంద్రం డైరెక్టర్ ఉజ్వల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో ఏదో ఒక అంతర్లీనమైన కళ దాగి ఉంటుందని, దానిలో రాణించ దానికి సరైన శిక్షణ అవసరమని, మంచి శిక్షణ వలన మరియు కఠోర శ్రమ వలన మనం లక్ష్యాన్ని చేరుకోగలమని ఈ సందర్భంగా తెలియజేశారు.వైఎస్ఆర్సిపి యువజన నాయకులు, ఈశ్వర్ కౌశిక్ మాట్లా డుతూ మనకు ఉన్న అన్ని అవకా శాలను తెలుసుకొని, వాటిని బయటకు తీసుకువచ్చి జీవితంలో మనం అనుకున్న దాన్ని సాధించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి.శశిభూషణరావు మాట్లాడుతూ జిల్లాస్థాయి యువజనోత్సవాలు సీతం కళాశాలలో జరగడం ఆనందంగా ఉందని, అలాగే గురజాడ అప్పారావు గారి 161వ జయంతిని పురస్కరించుకొని ఆయనను స్మరించుకున్నారు. ఇద్దరు యుగపురుషులు స్వామి వివేకానంద, గురజాడ అప్పారావు ని స్మరిస్తూ యువజ నోత్సవాలు జరుపుకోవడం ఆనందంగా ఉందని, భారతదేశం యువజన దేశమని మనమంతా స్వామి వివేకానంద, గురజాడ అప్పారావు వారసులం కావాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామ మూర్తి ఈ సందర్భంగా కోరారు. అలాగే వివిధ పోటీల్లో పాల్గొని గెలుపొందిన వారికి ముఖ్య అతిథిలు చేతుల మీదుగా బహు మతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన వివిధ కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సీతం కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గురజాడ అభ్యుదయ దార్శనికుడు : జనసేన నేత గురాన అయ్యలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : మహాకవి గురజాడ అప్పారావు గొప్ప సంఘ సంస్కర్త, ఆధునిక అభ్యుదయ వాది అని జనసేన నేత గురాన అయ్యలు పేర్కొన్నారు. గురజాడ అప్పారావు జయంతిని పురస్కరించుకొని గురాజాడ స్వగృహంలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గురజాడ రోడ్డులో గురజాడ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లా డుతూ సమాజానికి గురజాడ చేసిన సేవలను కొనియాడారు. తన రచనల ద్వారా సామాజిక చైతన్యాన్ని తీసుకొచ్చారని, ఎందరికో ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. తోటి వారికి సహాయాన్ని అందించాలని గురజాడ చెప్పిన మాటలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని తెలిపారు. ఆయన ఆశయాలను భావి తరాలకు అందించడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.రామచంద్రరాజు, విసినిగిరి శ్రీనివిసరావు, కాటం అశ్విని, మాతా గాయిత్రి, దుప్పాడ లక్ష్మీ, పితాల జ్యోతి, చక్రవర్తి, ఎల్.రవితేజ, ఏంటి రాజేష్, అడబాల వేంకటేష్, ఎమ్. పవన్ కుమార్, వజ్రపు నవీన్ కుమార్, పృథ్వీ భార్గవ్, అభిలాష్ , సాయి, సురేష్ కుమార్, హిమంత్ కుమార్, అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

విశాఖఉక్కు -ఆంధ్రుల హక్కు.. స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకుందాం



విశాలాంధ్ర - గరివిడి : తెలుగు ప్రజలు సత్తా చాటి విశాఖ స్టీల్ ప్లాంట్ ను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీపరం కాకుండా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.లోకనాథం పిలుపు నిచ్చారు. విశాఖపట్నంలో ప్రారంభ మైన విశాఖ ఉక్కు రక్షణబైక్ యాత్ర గురువారం ఉదయం గరివిడి స్థానిక పెట్రోల్ బంక్ వద్ద సిపిఎం నాయుకులు అంబళ్ల గౌరి నాయుడు ఘన స్వాగతం పలికారు. అదేవిధంగా చీపురుపల్లిలో అంగన్వాడీ టీచర్స్ పువ్వుల జల్లి ఘనసాగుతం పలికారు. చీపురుపల్లిలో సభలో సిపిఎం కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.లోకనాథం మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ కు సొంత గొనులను కేటాయించకుండా, ముడి సరుకులు అడ్డుకోబోతుందన్నారు. రాష్ట్రంలోని వైసీపీ, టీడీపీ, జెనసేన, స్టీల్ ప్లాంట్ కు మా మద్దతూ అంటూ చెపుతున్నారు గాని బీజేపీ కి వెతిరేకంగా ఎవ్వరు ముందుకు రావడం లెదు ని అయన అన్నారు. ప్రైవేటీకరణ విధానాన్ని ఎట్టి పరిస్థితిలోనైనా సహించేది లేదని అన్నారు. దేశ కార్మిక వర్గ పోరాట చరిత్రలో ఉక్కు పరిరక్షణ ఉద్యమం చారిత్రాత్మకంగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టీవీ రమణ, సిపిఎం నాయకులు అంబళ్ల గౌరి నాయుడు, జె. విశ్వనాథరాజు, ఫ్యాకర్ కార్మికులు, అంగన్వాడీ టీచర్స్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరశిస్తూ 9వ రోజు టీడిపి నేతల దీక్షలు

విశాలాంధ్ర - పార్వతీపురం : బాబు గారికి తోడుగా ఒక నియంతపై పోరాటంకోసం మేము సైతం రిలే నిరాహార దీక్షలలో భాగంగా బుధవారం నాడు తొమ్మిదోరోజు నియోజక వర్గంలోని టీడీపీ నేతలు,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొని నరిసిపురంగ్రామంలో దీక్షలు చేపట్టారు. టీడీపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ వారంతా దీక్షలో వైఎస్సార్సీపీ ప్రభుత్వ తీరును, సీఎం జగన్ తీరుపై మండి పడ్డారు. అన్ని వర్గాలవారు పాల్గొంటూ ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తుతున్నారని తెలిపారు. మహిళలు కూడా స్వచ్ఛందంగా ముందుకువచ్చి రిలే నిరాహార దీక్షలలో పాల్గొంటున్నట్లు తెలిపారు. నియోజకవర్గం ఇంచార్జి బోనెల విజయ్ చంద్ర అక్రమ అరెస్టును ఖండిస్తూ తక్షణమే చంద్రబాబును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రోజుకొక తరహాలో నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. నియోజక వర్గంలోని మూడు మండలాల, పట్టణ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున విచ్చేసి నిరసనలో పాల్గొంటూ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. మచ్చలేని నాయకుడు చంద్రబాబు నాయుడు అరెస్టు తీరును అన్ని వర్గాల ప్రజలు చూసారని, త్వరలోనే బుద్ధి చెబుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్భాపు ఉదయభాను, జేపీ, డాక్టరు భాను ప్రసాద్ తదితర మండలనాయకులు పాల్గొన్నారు.

విజయనగరం టౌన్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు కు నిరసనగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు గురువారం అశోక్ బంగ్లా వద్ద విజయ నగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎస్సి సెల్ నాయకులు 9వ రోజు రిలే నిరాహా దీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు దీక్ష చేస్తున్న వారికి సంఘీభావం తెలిపారు. మరియు మహాకవి గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా దీక్ష ప్రాంగణం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం పోస్ట్ కార్డు ఉద్యమంలో భాగంగా మేము సైతం చంద్రబాబు కు మద్దతు తెలుపుతూ పోస్ట్ కార్డుపై సంతకం చేశారు. ఈ సందర్భంగా అశోక్ గజపతిరాజు మాట్లాడుతూ చంద్రబాబుకు మద్దతుగా వేలాదిమంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మద్దతు తెలపడం అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో బొద్దుల నర్సింగరావు, ప్రసాదుల వరప్రసాద్ నియోజకవర్గంలో పార్టీ శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సూర్యపీఠంలో నాగసిద్ధ గణపతి యాగ పూర్ణాహుతి

విశాలాంధ్ర - బెలగాం : శ్రీ సూర్య పీఠం నందు వేంచేసియున్న శ్రీలక్ష్మి గణపతి స్వామి ప్రీతికరంగా నవవిధ గణపతి ఆరాధనలు చేశారు. యజ్ఞశాలలో పార్వతి పరమేశ్వరుల సమేతంగా శ్రీ నాగసిద్ధ గణపతిని ప్రతిష్ఠించారు. ముందుగా విఘ్నేశ్వర పూజ పుణ్యా హవాచనం పరిషత్ ప్రాయశ్చిత్తం రక్షాసూత్ర ధారణ పంచగవ్య ప్రాశన అఖండ దీప స్థాపన, యోగిని క్షేత్రపాలక వాస్తు నవగ్రహ మంటపములు ఆవాహన చేశారు. అనంతరం ప్రధాన వేదిక పైన 32 గణపతులు మూల మంత్రములు ఉచ్చరిస్తూ ప్రాణ ప్రతిష్ఠాపన చెసి పంచపాలికా స్థాపన, అగ్ని ప్రతిష్ఠాపన, గణెష మూలమంత్ర హెూమం, శ్రీ గణేశ షడంగ పారాయణ, అష్ట దిక్పాలకులకు పూజ చేశారు. మూడు రోజుల యాగంలో ప్రత్యేక హెూమములు, నవనాగార్చన, సర్పసూక్త, గణేషసూక్త, గణపతి అథర్వశీర్ష, రుద్రమంత్ర, విశ్వశాంతి మంత్ర పారాయణలు, హెూమములు, అభిషేకములు, లక్ష పత్రి పూజ పూర్ణాహుతి హెూమం నిర్వహించామని యాగ అధ్వర్యులు బ్రహ్మశ్రీ వేమకోటి నరహరి శాస్త్రి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేమకోటి వివేకానంద శర్మ, రామకృష్ణ శర్మ పాల్గొన్నారు.

47వ డివిజన్‌లో 'గడపగడపకు మన ప్రభుత్వం'

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : నగరంలోని 47 వ డివిజన్ కంటోన్మెంట్ ప్రాంతం యాతవీధి నుండి ప్రారంభమైన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో జోనలించార్జ్ కోలగట్ల తమ్మన్న శెట్టి పాల్గొన్నారు. గురువారం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అమలు తీరును వివరిస్తూ ఇంకా పథకాలు పొందలేని వారి వివరాలను తెలుసుకొని అందుకు గల కారణాలను వివరించారు. ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ పథకాలు తమ ముంగిటకే చేరి నేరుగా తమ ఖాతాలకు నిధులు జమ కావడంతో స్థానికల్లో ఆనందం వ్యక్తం అయింది. ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కోలగట్ల తమ్మన్నశెట్టి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును తెలుసుకునేందుకు అలాగే ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చక్కటి వేదికగా నిలుస్తోందని అన్నారు. ఎన్నికల హామీలో ఇచ్చిన ప్రతి ఒక్క వాగ్దానాన్ని అమలు చేస్తూ వైసిపి ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్చార్జి దూబే పాల్గొన్నారు.

గిరిజనానికి న్యాయం చేయండి : ట్రైబల్ రైట్స్ ఫోరం అభ్యర్థన

విశాలాంధ్ర - కురుపాం : గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు న్యాయం జరిగేల చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు అనంత్ నాయక్‌ను ట్రైబల్ రైట్స్ ఫోరం నాయకులు కోరారు. గురువారం గుమలక్ష్మీ పురం మండల పర్యటన లో ఉన్న ఆయనను కలిసి వినతిపత్రం లోవరాజు, రామకృష్ణ, చంద్రశేఖర్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1/70 పకడ్బందీగా అమలు చేయాలని, నకీలి కులధ్రృవీకరణ పత్రాలు పై సకాలంలో విచారణ పూర్తి చేసి నకీలి లకు చరమగీతం పాడాలని ,ఏజెన్సీ ప్రాంతంలో ఫీసా చట్టం సమగ్రంగా అమలుచేయాలని ,జీఓ నంబర్ 3 పునరుద్ధరణ కు పోరాడాలని, ఏకలవ్య పాఠశాలలులో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, ఇతర ఖాళీలను సకాలంలో భర్తీ చేయాలని, గిరిజన ప్రాంతాల్లో గెడ్డలు, వాగులు పైచెక్ డ్యాంలు, వంతెనలు, కాజ్‌వే లను నిర్మించాలని ఆశ్రమ పాఠశాలలో వైద్య సిబ్బంది నియమించాలని కోరుతూ వినతిపత్రం అందజేసి నట్లు తెలిపారు.

గిరిజన సంక్షేమానికి అంకితభావంతో పనిచేయండి: ఎస్టీ కమీషన్ సభ్యులు

విశాలాంధ్ర - పార్వతీపురం : గిరిజన సంక్షేమానికి అంకితభావంతో పనిచేసి, వారి జీవితాలలో వెలుగులు నింపాలని జాతీయ షెడ్యూలు తెగల కులాలు కమీషన్ సభ్యులు అనంత నాయక్ అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా అనంత నాయక్ మాట్లాడుతూ డా.బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగంలో గిరిజనుల అభివృద్ధి కోసం పలు అధికరణలు చేర్చారన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచుటకు కృషి చేయాలని, ఉద్యోగ ధర్మాన్ని చక్కగా నిర్వర్తించి సంతృప్తి పొందాలని ఆయన పేర్కొన్నారు. గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలని కోరారు. గిరిజన ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలు విస్తృతం చేయుటకు ఆరు బ్యాంకు శాఖలు ప్రతిపాదించామని చెప్పారు. ఆశావాహక జిల్లాల కేటగిరీలో జిల్లా ఉత్తమ ఫలితాలను సాధిస్తుందని వివరించారు. గిరిజన యువతకు నైపుణ్య అభివృద్ధి కల్పించి యువత మంచి ఉపాధి పొందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులు వివరించారు. జిల్లాలో గిరిజనులను ప్రధాన జీవన స్రవంతిలోకి తీసుకువచ్చుటకు యు.ఎస్.ఓ.ఎఫ్ కార్యక్రమం క్రింద్రక్రింద 190 మొబైల్ టవర్ల నిర్మాణంకు మంజూరు అయ్యాయని చెప్పారు. అవసరమగు చోట్ల స్థలాలు మంజూరుకు, రహదారుల నిర్మాణం చేపట్టడం జరుగుతోందన్నారు. ఇందుకు అవసరమైన అటవీ అనుమతులు త్వరగా జారీ చేస్తున్నామని వివరించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి సోమవారం జిల్లా కేంద్రంలో, బుధ, శుక్ర వారాల్లో మండలాల్లో స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. జిల్లాలో 27142 ఇళ్లలు మంజూరు కాగా, 11880 నిర్మాణం పూర్తి అయ్యాయని ఆయన చెప్పారు. 19218 ఇల్లు పునాదులు, ఆపై స్థాయిలో ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల ఇళ్ల పూర్తి చేయాలని ఇటీవల లక్ష్యంలో భాగంగా జిల్లాకు ఇచ్చిన 12232 లక్ష్యానికి గాను 12452 ఇల్లు పూర్తి చేయడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలో 168 గ్రామ సచివాలయాలు, 111 రైతు భరోసా కేంద్రాలు, 180 వెల్ నెస్ కేంద్రాలు పూర్తి చేసామని చెప్పారు. వైద్య సేవల్లో భాగంగా పిఎంజెఎవై హెల్త్ కార్డుల ఇకేవైసిని 97.34 శాతం సాధించామని చెప్పారు. హెల్త్ రికార్డులో జాతీయ స్థాయిలో ఉత్కృష్ట పురస్కార్ వరించిందని అన్నారు. కుటుంబ వైద్యుల విధానం చేపట్టి గ్రామాల్లో వైద్య సేవలు అందించడం జరుగుతుందని, రక్త హీనత సమస్య అధిగమించుటకు చర్యలు చేపడుతున్నామని ఆయన అన్నారు. శిశు మరణాలు నియంత్రణకు ఇమ్యునైజేషన్ కార్యక్రమం పక్కాగా చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. మాతృ మరణాలు నియంత్రణకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఆర్. ఓ.ఎఫ్.ఆర్ చట్టం క్రింద 1.79 లక్షల ఎకరాలకు సంబంధించి 67506 పట్టాలను గిరిజనులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. సీతంపేట ప్రాంతంలో పర్యాటక సర్క్యూట్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు ఉన్నాయని తెలిపారు. రూ.2.67 కోట్లతో తొమ్మిది పనులు మంజూరు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. విద్యుత్ సదుపాయం లేని గిరిజన గ్రామాలకు సౌర విద్యుత్, సాంప్రదాయ విద్యుత్ సదుపాయం కల్పించుటకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈకార్యక్రమంలో పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి విష్ణు చరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు, కమీషన్ సభ్యులు - సంచాలకులు జయంత్ జె సరోడే, స్పెషల్ రిపోర్టర్ రాధాకకాంత త్రిపాఠి, రీసెర్చ్ ఆఫీసర్ ఆర్.ఎస్. మిశ్రా, ప్రైవేట్ సెక్రెటరీ పి.కె.పరిడా, ట్రైబల్ రీసెర్చ్ మిషన్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ జి.చినబాబు, డా.చుక్కా నాగరాజు, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి శ్రీనివాస రావు, జి సి సి డివిజనల్ మేనేజర్ మహేంద్ర కుమార్ ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయమాస్టర్ అథ్లెటిక్స్ పోల్ వాల్ట్‌లో పతకం సాధించిన ఎఆర్ కానిస్టేబులు సన్యాసి నాయుడు

అభినందించిన ఎస్పీ ఎం.దీపిక

విశాలాంధ్ర - విజయనగరం : ఇటీవల శ్రీలంక దేశంలోని దియాగమ మహీంద రాజపక్స స్టేడియంలో ఆగస్టు 19 నుండి 21 వరకు జరిగిన అంతర్జా తీయ మాస్టర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ - 2023 క్రీడా పోటీల్లో విజయనగరం ఆర్మ్ రిజర్వు విభాగంలో కానిస్టేబులుగా పని చేస్తున్న పి.సన్యాసి నాయుడు పోల్వాల్ట్లో విశేష ప్రతిభ కనబర్చి రజత పతకం సాధించారు. అంతర్జాతీయ స్థాయిలో పతకం సాధించిన పి.సన్యాసి నాయుడు సెప్టెంబరు 21న జిల్లా ఎస్పీ ఎం.దీపిక ను జిల్లా పోలీసు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవగా,ఎస్పీ ఆయనను అభినందించి, అతని క్రీడా ప్రతిభను ప్రశంసించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక మాట్లాడుతూ - జిల్లా పోలీసుశాఖలో ఆర్మ్ రిజర్వు విభాగంలో కానిస్టేబులుగా పని చేస్తున్న పి. సన్యాసి నాయుడు క్రీడలపట్ల ఎంతో ఆసక్తితో సాధన చేసి, అంతర్జాతీయ స్థాయిలో పతకం సాధించడం చాలా గొప్ప విషయమని, సన్యాసి నాయుడు క్రీడా స్ఫూర్తి యువతకు ఆదర్శనీయమని కొనియాడారు. ఇప్పటికే పలుమార్లు జాతీయ స్థాయిలో క్రీడా పోటీల్లో పలు పతకాలు సాధించిన సన్యాసి నాయుడు, ఇటీవల శ్రీలంకలో నిర్వహించిన అంతర్జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్స్ కూడా భారత దేశం తరుపున 35ం విభాగంలో పోల్వాల్ట్ క్రీడాంశంలో రజత పతకం సాధించడం ఆయన క్రీడా ప్రతిభకు నిదర్శనమని జిల్లా ఎస్పీ ఎం. దీపిక అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో దేశతం తరుపున పాల్గొని, రజత పతకం సాధించిన సన్యాసి నాయుడుని విజయనగరం ఆర్మ్ రిజర్వు డిఎస్పీ యూనివర్స్, ఆర్ఐలు రమణమూర్తి, ఎన్. గోపాల నాయుడు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది అభినందించారు.

గురజాడ అప్పారావు రచనలు నేటి తరానికి మార్గదర్శనం

ధర్మవరం పాఠశాలలో గురజాడ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : గురజాడ అప్పారావు రచనలు నేటి తరానికి మార్గదర్శనం, తెలుగు భాషకు వెలుగు జాడ మన గురజాడ అప్పారావు అని ధర్మవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. ఉమామహేశ్వరరావు తెలిపారు. మహాకవి గురజాడ అప్పారావు 161వ జన్మదినోత్సవాన్ని పాఠశాలలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా "గురజాడ అప్పారావు" చిత్రపటానికి హెచ్ఎం బి. ఉమామహేశ్వరరావు, తెలుగు అధ్యాపకులు రహీం షేక్ లాల్, శ్రావణి, లావణ్య, శివాజీ, రాజేష్, జయలక్ష్మి, సురేంద్రనాథ్, సువర్ణ మంజుల, ఉపాధ్యాయులు పొట్నూరు శ్రీరాములు, శివరామకృష్ణ, మూర్తి, సకీనా బి, వీరాస్వామి తదితరులు గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హైస్కూల్ ప్లస్ ఫర్ గర్ల్స్ (ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల)తెలుగు అధ్యాపకులు రహీం షేక్ లాల్ మాట్లాడుతూ గురజాడ అప్పారావు రచనలు నేటి తరానికి మార్గదర్శకమని తెలియజేశారు. కన్యాశుల్కం, దిద్దుబాటు, దేశభక్తి, పుత్తడిబొమ్మ పూర్ణమ్మ, ముత్యాలసరాలు, కన్యక తదితర కథా వస్తువులతో గ్రంథాలను రచించి నవయుగ వైతాళికుడిగా ప్రసిద్ధి చెందినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బి.ఉమామహేశ్వరరావు, తెలుగు అధ్యాపకులు రహీం షేక్ లాల్, శ్రావణి, లావణ్య, శివాజీ, రాజేష్, జయలక్ష్మి, సురేంద్రనాథ్, సువర్ణ మంజుల, ఉపాధ్యాయులు పొట్నూరు శ్రీరాములు, శివరామకృష్ణ, మూర్తి, సకీనా బి, వీరాస్వామి, లోకిరెడ్డి కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

(జిపిఎస్)ను క్యాబినెట్ ఆమోదించటాన్ని వ్యతిరేకిస్తున్నాం

విశాలాంధ్ర - బెలగాం : ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఆమోదం లేని గ్యారంటీ పెన్షన్ స్కీం ను (జిపిఎస్) క్యాబినెట్ ఆమోదించటాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఎపిటిఎఫ్) 1938 రాష్ట్ర కార్యదర్శి పువ్వల ధనంజయరావు, పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు ఎం. శివున్నాయుడు, ప్రధాన కార్యదర్శి వి. ధనుంజయనాయుడు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఆమోదంలేని గ్యారెంటీ పెన్షన్ స్కీంను క్యాబినెట్ ఆమోదించడాన్ని పూర్తిగా వ్యతిరేకిసున్నామని, ఈ పెన్షన్ స్కీం పేరులోనే గ్యారెంటీ ఉంది కానీ పెన్షన్ ఇవ్వడంలో గ్యారంటీ లేదని కావున దీనిని గ్యారంటీలేని పెన్షన్ గా అభివర్ణిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వాధినేత ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో పాదయాత్రలో ప్రతి గ్రామంలో కూడా సిపిఎస్ ను రద్దు చేస్తామని చెప్పి, వారి మేనిఫెస్టోలో పొందుపరిచి మేనిఫెస్టోను భగవద్గీత, ఖురాను, బైబిలుతో సమానమని చెప్పిన ప్రభుత్వధినేత నిన్న జిపిఎస్ ను ఆమోదించినప్పుడు ఈ పవిత్ర గ్రంధాలు ఏమైనాయో ఆయన విజ్ఞతకే వదిలేద్దామని కావున ఈ విధంగా జిపిఎస్ ను ఆమోదించడాన్ని ఏరు దాటే దాకా ఓడ మల్లన్నలు ఏరు దాటిన తర్వాత బోడి మల్లన్నలుగా ఉద్యోగ, ఉపాధ్యాయులను చూస్తున్నారనడానికి ఇది ఒక నిదర్శనమని అన్నారు. ప్రభుత్వం జిపిఎస్ పేరుతో అనేకసార్లు చర్చలకు పిలిచినప్పటికీ పాత పెన్షన్ విధానం అమలు తప్ప మరే ప్రత్యామ్నాయం మాకు అవసరం లేదని చెప్పి ఎపిటిఎఫ్ గా సమావేశాలను బహిష్కరించడం ఉద్యోగ, ఉపాధ్యాయులకు విదితమేనని, ఈ ప్రభుత్వం, విద్యామంత్రి వచ్చిన తర్వాత ఉద్యోగ, ఉపాధ్యాయుల ఫ్రెండ్లీ ప్రభుత్వం అని చెబుతూ అనేక సమావేశాలు నిర్వహిస్తూ వారు ఉద్యోగ వర్గాలకు మేలు చేస్తున్నట్లుగా నటిస్తున్నారే తప్ప ఆ సమావేశాలతో ఒరిగిందేమీ లేదు సరికదా ఉద్యోగుల అభిప్రాయాలను, ఉద్యోగ సంఘాల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోకుండా ప్రభుత్వం అనుకున్నదాన్ని అమలుచేయటం కోసమే ఈ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఇదీ ప్రస్తుత ప్రభుత్వం యొక్క విధానమని, ఈ పథకం ఏ వర్గాల కోసం అయితే ఆమోదిస్తున్నారో ఆ వర్గాలవారు వద్దని చెబుతున్నా ప్రభుత్వం ఈ రకంగా ఆమోదించడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణి స్తున్నామన్నారు. ఈ పథకం దేశానికే ఆదర్శం అంటూ జిపిఎస్ పథకం యొక్క గొప్పతనాన్ని ప్రభుత్వ అధినేత చెబుతు న్నారంటే అది ప్రభుత్వం యొక్క కోణంలో నిజమై ఉండొచ్చు గాక ఎందు కంటే ఉద్యోగులకు ప్రభుత్వం నెల నెల జమ చేయాల్సిన కంట్రిబ్యూషన్ జమ చేయకుండా తప్పించుకొని సేఫ్ జోన్ లో ఉన్నది కావున ఇది ప్రభుత్వాలకు ఆదర్శం కానీ ఉద్యోగ ,ఉపాధ్యాయులకు, ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఆ వర్గాలు పెనంలో నుండి పొయ్యిలో పడ్డట్టేనని కావున ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేసి ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాల యొక్క అభిమానాన్ని చూరగొనాలని లేనియెడల అన్ని సంఘాలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున పోరాటం చేసి పాత పెన్షన్ విధానాన్ని సాధించుకుంటామని అన్నారు.

సైకో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి 2024లో తగిన బుద్ధి చెప్పండి

విశాలాంధ్ర - బొబ్బిలి : రాష్ట్రంలో సైకో పాలన చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనకు రానున్న 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గెలిపించి రాష్ట్రంలో సైకో పాలన చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బేబి నాయన పిలుపునిచ్చారు. రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి నారా.చంద్రబాబు నాయుడు ని అక్రమంగా అరెస్ట్ చేసి రిమాండ్ విధించడం పట్ల రాష్ట్ర ప్రజలందరూ నిరసన తెలుపుతూ చేస్తున్నటువంటి రిలే నిరాహార దీక్షలో భాగంగా నియోజకవర్గం ఇంచార్జ్ బేబినాయన నాయకత్వంలో గురువారంకు 9వ రోజు రిలే నిరాహార దీక్షలు చేరుకున్నాయి. ముందుగా టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బేబీ నాయన ఆధ్వర్యంలో ఇటీవల రిలే నిరాహార దీక్ష చేపట్టి మృతి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకురాలు సత్యవతి మృతికి ఐదు నిమిషాలు సంతాపం ప్రకటించారు. అందులో భాగంగానే గురువారం మండలం మెట్టవలస గ్రామ సర్పంచ్ పువ్వల.మాధవరావు ఆధ్వర్యంలో గ్రామంలో గల సుమారు 100 మంది మహిళలతో రిలే నిరాహార దీక్ష చేపట్టి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ దీక్షా కార్యక్రమంలో నారా చంద్రబాబు నాయుడుకి తోడుగా మేమున్నాం అంటూ చంద్రబాబు నాయుడుకి మద్దతు తెలుపుతూ వందలాదిగా పోస్ట్ కార్డులు రాసి చంద్రబాబునాయుడు పేరు మీద రాజమండ్రి సెంటర్ జైలుకి పోస్ట్ చేసే కార్యక్రమం చేపట్టారు.ఈ దీక్షా కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అల్లాడ .భాస్కరరావు, మండల పార్టీ అధ్యక్షుడు వాసిరెడ్డి. సత్యనారాయణ ,బొబ్బిలి పట్టణ అధ్యక్షుడు రాంబార్కి.శరత్ బాబు నియోజకవర్గంలో గల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.దీక్షా సమయం ముగింపు దశకు చేరుకున్న సమయంలో పట్టణ అధ్యక్షుడు రాంబార్కి.శరత్ బాబు కార్యక్రమంలో పాల్గొన్న మహిళా మణులు అందరిచేత నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమణ చేశారు.

వలంటీర్లుకు విద్యాశాఖ జిఇఆర్-100 సర్వే బాధ్యతలు

విశాలాంధ్ర-జామి: కీలకమైన బాధ్యతలు, సేవా దృక్పదంతో చేయాలని ప్రభుత్వం అనేక మార్లు చెబుతుంటే హాంగిపోంయన వలంటీర్లుకు నేడు సర్వే పేరుతో అదే ప్రభుత్వం చుక్కలు చూపిస్తోంది. కష్టం కొండంత.. ప్రతిఫలం గోరింతగా మారింది. ఇప్పటికే అనేక కీలకమైన బాధ్యతలను అప్పటించిన అధికారులు తాజాగా జగనన్న ఆరోగ్య సురక్షలో వలంటీర్లు సర్వేను కీలకంగా మార్చింది. ఈసర్వే పూర్తి కాకుండానే తాజాగా విద్యాశాఖకు సంభందించిన జిఇఆర్-100శాతం సర్వే బాధ్యతలను వలంటీర్లుకు అప్పగిస్తోంది. రాష్ట్రంలో 5ఏళ్ళనుంచి 18 ఏళ్ళ వయసు కలిగినవారంతా బడిలోలేదా కళాశాలలో ఉండాలనే లక్ష్యంతో ప్రస్తుతం ప్రభుత్వం సర్వే చేయిస్తోంది. విద్యాశాఖ ద్వారా విద్యార్థుల ప్రస్తుత విద్యాభ్యాసం ఏవిదంగా ఉందో, స్థానికంగా అందుబాటులో ఉంటున్నాడా, వలస వెళ్ళిపోయారా..? అనే అంశాలపై సర్వే చేస్తున్నారు. ఇందుకు సంభ:దించిన విద్యార్థుల జాబితాలను విద్యాశాఖే వలంటీర్లు అప్పగించింది. అలాగే సచివాలయాలకు చెందిన వెల్ఫేర్ అసిస్టెంట్‌లకు వలంటీర్లుతో సర్వే చేయించే బాధ్యతలను అప్పగించారు. ఈమేరకు జామి మండలానికి సంభందించి అన్ని సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్‌లతో గురువారం ఎంపిడివో ఎం. సతీష్, ఎంఇవో జయశ్రీ, ఎంఇవో-2 గంగరాజులు సమావేశమై సర్వే వివరాలను తెలియజేసారు. అయితే ఈసర్వే చేసే సమయంలో వలంటీర్లు యాప్‌తో అనేక ఇబ్బందులు పడుతున్నారని సమాచారం.

ఘనంగా కొనసాగుతున్నశ్రీలక్ష్మి నరసింహస్వామి ముడుపుల పూజలు

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని సీతానగరంలో గల శ్రీలక్ష్మినరసింహస్వామి ఆలయంలో గురువారం జరిగిన ముడుపుల పూజలకు పెద్దఎత్తున భక్తులు వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో తెల్లవారుజామున నుండి సాయత్రం వరకు శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారికి ఆలయఅర్చకులు పీసపాటిశ్రీనివాసాచార్యులు, రామానుజాచార్యులు, మురారి, మనోజ్ ల ఆధ్వర్యంలో పూజలను నిర్వహించారు. ప్రతీగురువారం శ్రీలక్ష్మి నరసింహస్వామీ దేవాలయంలో జరుగుతున్న ముడుపుల పూజలకు అనూహ్య స్పందనతో పెద్ద ఎత్తున వివిధ ప్రాంతాలనుండి భక్తులు విచ్చేసి భక్తిశ్రద్ధలతో, ఉపవాసాలతో పూజలు చేస్తున్నారు. భక్తులు గోవింద నామస్మరణతో ప్రదక్షిణలు చేస్తూ పూజల్లో పాల్గొంటారు.తొమ్మిది వారాలపాటు ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు ముడుపులు పూజలు పూర్తయ్యాక వారి ఇలవేల్పు దేవాలయాలకువెళ్లి హుండీలో వారి ముడుపులు వేయడం గమనార్హం. ప్రతీ గురువారం జరిగే పూజలకు ఎక్కువ మంది యువతీ యువకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు.గురువారం నాడు పాతభక్తులతో పాటు కొత్తగా 130మంది భక్తులు ముడుపులు కట్టగా భక్తులతో ఆలయం కిటకిటలాడింది.

తెలుగు సాహిత్యానికి గుర జాడ : ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రావాడ

విశాలాంధ్ర - వేపాడ : ఆధునిక యుగ వైతాళికుడు గురజాడ అప్పారావు తెలుగు సాహిత్యానికి గురు జాడ అని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వరరావు అన్నారు. మండలంలోని బక్కు నాయుడుపేట ఆదర్శ పాఠశాలలో గురువారం గురజాడ అప్పారావు జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురజాడ అప్పారావు సంఘ సంస్కరణలు, దేశభక్తికి సంబంధించి ఉదాహరణలతో విద్యార్థులకు వివరించారు. గురజాడ జీవిత చరిత్రను విద్యార్థులంతా విపులంగా చదివి ఆయన అడుగుజాడల్లో నడుస్తూ సమాజ హితానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని గురజాడ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

బూర్జలో ఎరువుల నిల్వలు పరిశీలించిన వ్యవసాయశాఖ ఏడి

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని బూర్జ గ్రామంలోగల విజయరామ ఫెర్టిలైజర్ దుకాణంలో ఎరువులు నిల్వలను వ్యవసాయశాఖ సహాయ వ్యవసాయ సంచాలకులు టి వెంకటేష్ పరిశీలించారు. రికార్డుల నిర్వహణ పరిశీలించి, రైతులతో మాట్లాడారు.సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

ఈకేవైసీ త్వరితగతిన చేయాలి : రైతులకు సంబందించి ఈకేవైసిను త్వరిత గతినచేయాలని, ఈపంటల నమోదును కూడా ఈనెల 30లోగా పూర్తి చేయాలని ఏడి వెంకటేశ్ పిలుపు నిచ్చారు.మండలంలోని విఆర్ఓలు, విఏ ఏ లతో సమావేశాన్ని ఏర్పాటుచేసి దీనిపై ఆయన మాట్లాడి రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని కోరారు.

నిత్య నూతనంగా గురజాడ రచనలు

విశాలాంధ్ర - పార్వతీపురం : వందేళ్ళు దాటినా గురజాడ రచనలు ఇప్పటికీ నిత్యనూతనంగా వుంటూ ప్రస్తుత సామాజిక సమస్యలకు సయితం అద్దం పడుతున్నాయని రచయిత చదలవాడ సత్యనారాయణ అన్నారు. స్నేహకళాసాహితి ఆధ్వర్యంలో గురువారంనాడు వేదాంత కళాశాలలో గురజాడ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురజాడ గొప్ప దార్శనికుడని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన వల్ల రోహిణీకుమార్ మాట్లాడుతూ గురజాడ అందించిన వారసత్వాన్ని ఇప్పటి రచయితలు అందిపు చ్చుకుని రచనలు చేయాలని అన్నారు. పార్వతీపురం అరసం కార్యదర్శి పాలకొల్లు రామలింగస్వామి, స్నేహకళా సాహితి వ్యవస్థాపకులు గంటేడ గౌరునాయుడు, అరసం అధ్యక్షుడు చింత అప్పలనాయుడు, మల్లిపురం జగదీశ్, చందనపల్లి గోపాలరావు, గంటేడ సోమేశ్వరరావు, పక్కి రవీంద్రనాథ్, టి. పద్మావతి, సి.హెచ్. పారినాయుడు తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంలో చిరంజీవి రితిక్ రెడ్డి గురజాడపై చేసిన ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది.

విజయనగరం : ఎస్.టి కమిషన్ చైర్మన్ డా.డివిజి శంకర రావు గురువారం గురజాడ జయంతిని పురస్కరించుకుని గురజాడ గృహాన్ని సందర్శించారు. గురజాడ చిత్రపటానికి పూల మాలలను వేసి నివాళులర్పించారు. గురజాడ గృహం లోని గురజాడ సాహిత్యాన్ని, గురజాడ వస్తువుల ను వీక్షించారు. చైర్మన్ వెంట జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి, గురజాడ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కురుపాంలో బాబు తోనే మేము

విశాలాంధ్ర - కురుపాం : కురుపాం నియోజకవర్గ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ అధినేత గౌరవ నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా గిరిజన విభాగం ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తోయక జగదీశ్వరి గారి సమక్షంలో రిలే నిరాహారదీక్ష చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కురుపాం స్థానిక కురుపాం మండల పార్టీ కన్వీనర్ కలిసెట్టి కొండయ్య గుమ్మలక్ష్మిపురం మండల పార్టీ కన్వీనర్ పాడి సుదర్శనరావు, రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్, అరుకు పార్లమెంట్ యస్.టి.సెల్ అధికార ప్రతినిధి నందివాడ కృష్ణబాబు, క్లస్టర్ ఇంచార్జ్ ఇప్పటికే వెంకటరావు, యస్.టి సెల్ సభ్యులు తాడంగి రామారావు, మ్లాసయ్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

జగనన్న లే అవుట్ లో మరుగుదొడ్లు, సోక్ పిట్లు తక్షణమే నిర్మించాలి

గృహ నిర్మాణ శాఖ జిల్లా పిడి శ్రీనివాస్

విశాలాంధ్ర - మెరకముడిదాం : మండలానికి మంజూరు అయిన జగనన్న లే అవుట్ లు, సొంత స్థలాల్లో మరుగు దొడ్లు, సోక్ పిట్లు తక్షణమే నిర్మించేందుకు ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు కృషి చేయాలని గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ వి శ్రీనివాస్ సూచించారు. గురువారం నాడు స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో గృహ నిర్మాణ శాఖ పై ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ లును ఉద్దేశించి పిడి శ్రీనివాస్ మాట్లాడుతూ మండలం లో లే అవుట్ లో పూర్తి అయిన 1,462 గృహాలు లో మరుగు దొడ్లు, సొంత స్థలాల్లో 213 సోక్ పిట్లు తక్షణమే నిర్మించాలని తెలిపారు. సోక్ పిట్ లు వలన భూమిలో నీటి నిల్వలు పెరుగుతాయన్నారు.గతంలో మంజూరు అయిన ఇల్లులుకు కూడా మరుగు దొడ్లు మంజూరు చేయ వచ్చని తెలిపారు. ప్రతీ ఇంజనీరింగ్ అసిస్టెంట్ పనులును తప్పనిసరిగా పరిశీలించాలన్నారు. పరిశీలించకుండా బిల్లులు చెల్లించిన ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లుపై చర్యలు తప్పవు అన్నారు.ఈ కార్యక్రమం లో గృహ నిర్మాణ శాఖ ఇఇ డి శ్రీనివాసన్, డి ఇ మురళీ మోహన్, ఎంపిడి రత్నం, హౌసింగ్ ఎ ఇ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

9వ రోజు రిలే నిరాహారదీక్షలో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ, నాయకులు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయడు అక్రమ అరెస్ట్, పార్టీ నేతలు, కార్యకర్తలపై పోలీసుల దాడులు, అక్రమ అరెస్టులకు నిరసనగా ఎస్.కోటలోని ఆకుల డిపో వద్ద గురువారం 9వ రోజు రిలే నిరాహారదీక్షలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ ఆధ్వర్యంలో లగుడు రవికుమార్, గుమ్మడి వాణి భారతి, ఇప్పాక త్రివేణి, సన్యాసినాయుడు బాదిరెడ్డి, సత్యారావు లగుడు తదితరులు దీక్షలో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు రాయవరపు చంద్రశేఖర్, జుత్తాడ రామసత్యం, లెంక శ్రీను, ఇప్పాక త్రివేణి, ఆదారి ఉమామహేశ్వరరావు, గనివాడ సన్యాసినాయుడు, కోరుకొండ శ్రీనివాస్ రావు, మాదిబోయిన మంగరాజు, మండా త్రినాథ్, ఐదు మండలాల తెలుగుదేశం సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొంప క్రిష్ణ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రిగా 14 ఏళ్లు పనిచేసిన చంద్రబాబు నాయుడు సారథ్యంలో టీడీపీ మళ్లీ అధికారంలోకి రాబోతోందని తెలిసే రాష్ట్ర ప్రభుత్వం, సీఎం జగన్మోహన్ రెడ్డి కుట్రలతో చంద్రబాబుపై అక్రమంగ అరెస్టు చేసి జైలులోకి పంపారని విమర్శించారు. ఈ కేసులు నుండి త్వరలోనే చంద్రబాబు బయటకు వస్తారని, టీడీపీకి పూర్వవైభవం వస్తుందని స్పష్టం చేశారు.

లక్ష్య సాధనతో జీవితానికి నిర్వచనం : అనంత నాయక్

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : విద్యార్థి దశ నుండి ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకొని సాధించడంలో జీవితానికి ఒక నిర్వచనం ఉంటుందని జాతీయ షెడ్యూలు తెగల కులాలు కమీషన్ సభ్యులు అనంత నాయక్ అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా గుమ్మలక్ష్మి పురం ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాల, నీలకంఠా పురం గిరిజన సంక్షేమ బాలికోన్నత పాఠశాలలను గురువారం సందర్శించారు. విద్యా బోధన, పాఠశాల, వసతి గృహంలోని మౌలిక సదుపాయాలు కల్పనపై విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. విద్యా పరిజ్ఞానంతో పాటు గిరిజన తెగల సంస్కృతులు, సాంప్రదాయాలు, ఎంత వరకు గిరిజన సాంప్రదాయ నృత్యాలు పై మక్కువ ఉన్నది అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులు ప్రతీ ఏటా నిర్వహించే గిరిజనోత్సవాల్లో సవర, కంది కొత్తలు నృత్యాలు ప్రదర్శిస్తున్నట్లు తెలవడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. షెడ్యూలు తెగలలో ఎంతమంది విద్యార్థులు ఉంటున్నారని అడగ్గా సవర, కొండ దొర, సవర వంటి వర్గాల విద్యార్థులు విద్య ను అభ్యసిస్తున్నట్లు ప్రాజెక్ట్ అధికారి సి.విష్ణు చరణ్ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమ శిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నతమైన లక్ష్యాలు నిర్దేశించుకొని సాధనకు కఠోర దీక్ష ను అలవర్చుకోవాలని అన్నారు. విద్యతోనే జీవన ప్రమాణాలు, కుటుంబ వికాసం సాధ్యమని విద్యార్థులలో ప్రేరణ కల్పించారు. ప్రభుత్వం నాణ్యమైన విద్యకు కల్పిస్తున్న వసతులను, పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతకు ముందు ఏకలవ్య గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన వైజ్ఞానిక, పుస్తక, గిరిజన సాంప్రదాయ కళా ఆకృతులు, చేతి వృత్తి అల్లికలు, డిజిటల్ బోధన బోర్డ్, ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా కానుక కిట్లు, యూనిఫామ్ లు వంటి తదితర ప్రదర్శనలు తిలకించి సంతృప్తిని వ్యక్తం చేశారు. బోజన శాల, డార్మేటరి, పాఠశాల నిర్వహణ పరిశీలించి సంతృప్తి చెందారు. అనంతరం గుమ్మ లక్ష్మి పురం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పరిశీలించారు. ఎంత మంది వైద్యులు విధులు నిర్వహిస్తున్నది, మందులు నిల్వలు, ఆసుపత్రి నిర్వహణ వంటి వివరాలు పై ఆరా తీశారు. వెనుకబడిన ప్రాంతాలైనందున మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు సమయపాలన పాటించాలని సూచించారు. నేను కూడా ఆశ్రమ పాఠశాలలో చదివానని ఆయన చెప్పారు. ఆశ్రమ పాఠశాలలో ఉండటం బాగుందా ఇంటికి వెళ్లాలని అనిపిస్తుందా విద్యార్థులను అడుగగా ఇక్కడే ఉండాలని అనిపిస్తుందని, అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. పదవ తరగతి తరువాత ఏమి చేయాలని అనుకుంటున్నారు ? సెలవులకు ఇంటికి వెళ్ళినప్పుడు తల్లిదండ్రులకు సహాయం చేస్తున్నారా అని అడిగారు. పదవ తరగతి తరువాత ఏమి చేయాలో తెలుసుకోవాలని, అవకాశాలు అందిపుచ్చుకోవాలని, తల్లిదండ్రులకు సహాయం చేయాలని సూచించారు. సంస్కృతిని సాంప్రదాయాలను పరిరక్షించుకోవాలని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల డార్మిటరి పరిశీలించిన సభ్యులు దోమలు రాకుండా చర్యలు తీసుకోవాలని, ఫ్యాన్ లు, విద్యుత్ కల్పించాలని ఆయన అన్నారు. నిర్దేశిత సమయంలో వైద్య సేవలు అందించాలని ఆయన ఆదేశించారు. ఆహార పదార్థాల తయారీ ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి విష్ణు చరణ్, కమీషన్ సభ్యులు - సంచాలకులు జయంత్ జె సరోడే, స్పెషల్ రిపోర్టర్ రాధాకకాంత త్రిపాఠి, రీసెర్చ్ ఆఫీసర్ ఆర్.ఎస్. మిశ్రా, ప్రైవేట్ సెక్రెటరీ పి.కె.పరిడా, ట్రైబల్ రీసెర్చ్ మిషన్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ జి.చినబాబు, డా.చుక్కా నాగరాజు, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి కె శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.